LVPEI
So that all may see
L V Prasad Eye Institute

పత్రికా ప్రకటన

# ప్రపంచంలోని 2% అగ్ర శాస్త్రవేత్తలలో
# ఎల్విపిఇఐనుంచి ఐదుగురిని పేర్కొన్న స్టాన్ఫర్డ్ యూనివర్సిటీ అధ్యయనం

***నేత్ర పరిశోధనలో భారతదేశంనుంచి ఉత్తమశ్రేణి పదిమంది జాబితాలో సంస్థ ఆధిపత్యం***

**హైదరాబాద్: 5 నవంబర్ 2020: ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ)కు చెందిన** ప్రముఖ సీనియర్ శాస్త్రవేత్తలలో ఐదుగురు ప్రపంచవ్యాప్తంగా 100,000మంది శాస్త్రవేత్తల డేటాబేస్ లో అగ్రశ్రేణి భారతీయ పరిశోధకుల జాబితాలో ఉన్నారు. ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థనుంచి – స్థాపనా అధ్యక్షులు **డా గుళ్ళపల్లి ఎస్ రావు**; విశిష్ట శాస్త్రవేత్త మరియు డైరెక్టర్ ఎమిరిటస్, ప్రొఫెసర్ బ్రియన్ హోల్డెన్ ఐ రిసెర్చ్ సెంటర్ **ప్రొఫెసర్ డి బాలసుబ్రహ్మణియస్**; డైరెక్టర్, లాబొరేటరీ సేవలు **డా సావిత్రి శర్మ**; విజిటింగ్ ప్రొఫెసర్ **ప్రొఫెసర్ జిల్ కీఫె** డేటాబేస్ లో 'ఆఫ్థల్మాలజీ' విభాగంలోని 2% అగ్ర శాస్త్రవేత్తలలో స్థానం పొందగా, విశిష్ట శాస్త్రవేత్త మరియు ప్రొఫెసర్ బ్రియన్ హోల్డెన్ ఐ రిసెర్చ్ సెంటర్ పూర్వ డైరెక్టర్ **డా ఎస్ శివాజీ** ఈ జాబితాలో 'మైక్రోబయాలజీ' వర్గంలో పేర్కొనబడ్డారు. డా గుళ్ళపల్లి ఎన్ రావు భారతదేశంలో నేత్ర పరిశోధనలో అగ్ర శాస్త్రవేత్తగా స్థానం పొందారు.అదనంగా, ఎల్విపిఇఐ ఫాకల్టీ పూర్వ సభ్యులు డా వీరేందర్ సాంగ్వాన్ మరియు డా సంతోష్ హోనావర్ కూడా జాబితాలో చేర్చబడ్డారు.

పేర్కొన్న ఈ ఉన్నతశ్రేణి ఉదాహరిత శాస్త్రవేత్తల డేటాబేస్ **అమెరికాలోని స్టాన్ఫర్డ్ యూనివర్సిటీ**కి చెందిన ఒక శాస్త్రవేత్తల బృందంచే  రూపొందించబడి, పిఎల్ఓఎస్ బయాలజీ జర్నల్ లో ప్రచురించబడింది. ఇందులో అనులేఖనాల సంఖ్య ఆధారంగా అన్ని రంగాలలోని ఉన్నతశ్రేణి 100,000 శాస్త్రవేత్తలందరూ మరియు/లేదా వారి విభాగాలలో ఉన్నతశ్రేణి 2% చేర్చబడ్డారు. స్కోపస్ డేటాబేస్ నుండి 6.8 మిలియన్ల ఫలప్రదమైన రచయితల డేటా సేకరించబడింది, అందులో ఉన్నతశ్రేణికి చెందిన 100,000 మంది విస్తృతంగా విశ్లేషించబడ్డారు.

"ప్రపంచ పరిశోధకుల జాబితాలో ఉన్న ప్రతి ఒక్కరికీ అభినందనలు.  భారతదేశ జాబితాలో ఎల్విపిఇఐ ఆధిపత్యంతో, మన సంస్థకు ఇది నిజంగా మంచి సమయం. పరిశోధనలో ప్రతి సంవత్సరం బడ్జెట్లో దాదాపు 13% ఎల్విపిఇఐ పెడుతున్న పెట్టుబడి మంచి లాభాంశాలను ఇస్తున్నందుకు నేనెంతో గర్విస్తున్నాను" అన్నారు అత్యుత్సాహంతో **డా గుళ్ళపల్లి ఎస్ రావు**.

జాబితాగురించి మరింత సమాచారానికి చదవండి:
https://journals.plos.org/plosbiology/article?id=10.1371/journal.pbio.3000918

**ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ**

ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) 1987 సంవత్సరంలో హైదరాబాద్ లో ఒక లాభాపేక్ష లేని, ప్రభుత్వేతర, సామాజిక దృక్పధమున్న సమగ్ర నేత్ర సంరక్షణా సంస్థగా స్థాపించబడింది. ఎల్విపిఇఐ రెండు ట్రస్టుల ద్వారా నిర్వహించబడుతున్నది – ది హైదరాబాద్ ఐ ఇన్స్టిట్యూట్ మరియు ది హైదరాబాద్ ఐ రిసెర్చి ఫౌండేషన్. సంస్థ అంధత్వ నివారణకై ప్రపంచ ఆరోగ్య సంస్థ సహకార కేంద్రం మరియు విజన్ 2020: ది రైట్ టు సైట్ కార్యక్రమానికి ఒక అంతర్జాతీయ వనరుల కేంద్రం. తన కార్యనిర్వహణకై ఎల్విపిఇఐకి పది క్రియాశీల విభాగాలున్నాయి – వైద్య సేవలు; విద్య; పరిశోధన; దృష్టి పునరావాసం; గ్రామీణ మరియు సామాజిక నేత్ర ఆరోగ్యం; నేత్రనిధి; అనుకూలవాదన మరియు విధాన ప్రణాళిక; సామర్ధ్య నిర్మాణం; ఆవిష్కరణ మరియు ఉత్పాదన అభివృద్ధి.

ఎల్విపిఇఐ నేత్ర సంరక్షణా వ్యవస్థ పిరమిడ్ నమూనాలో తెలంగాణా, ఆంధ్రప్రదేశ్, ఒడిషా మరియు కర్ణాటక రాష్ట్రాలలోని మారుమూల గ్రామీణ ప్రాంతాలను ఆవరిస్తూ ప్రస్తుతం హైదరాబాద్లో ఒక అత్యుత్తమ శ్రేణి కేంద్రం; భుబనేశ్వర్, విశాఖపట్నం మరియు విజయవాడలలో 3 తృతీయశ్రేణి కేంద్రాలు; 20 ద్వితీయశ్రేణి కేంద్రాలు; మరియు 196 దృష్టి కేంద్రాలున్నాయి.

**మరింత సమాచారానికి దయచేసి సంప్రదించండి:**

డా శ్రీదేవి యడవల్లి

కన్సల్టెంట్ – కమ్యూనికేషన్స్ అండ్ కార్పోరేట్ రిలేషన్స్

ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ

ఫోన్: +91 040 23547254, +91 040 30612444; Mobile: +91 9849171895